నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,3 సెప్టెంబర్ 2024

మంత్రి కందుల దుర్గేష్‌చే 1000 వరద బాధిత కుటుంబాలకు సహాయం

సోషల్ సర్వీస్ సెంటర్ సేవలు ప్రశంసనీయం : మంత్రి

నిడదవోలు/ ఏలూరు, మేజర్ న్యూస్: ఆపద అంటే ఆపన్న హస్తం అందించడమే ఏలూరు ఆర్ సి యం పీఠం ముఖ్య ఉద్దేశ్యమని పీఠాధిపతి, మోస్ట్ రెవ. డా.బిషప్ పోలిమేర జయరావు స్పష్టం చేశారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం కొత్త శంకరాపురం గ్రామంలో వరద ముంపు గ్రామాలు అయిన తాళ్ళపాలెం, నందలూరు, కంసాలిపాలెం, రావిమెట్ల, శింగవరం గ్రామాల లోని వరద బాధితులకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కతోలిక పీఠం సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ రెవ. ఫాదర్ తాతపూడి ఇమ్మానియేల్ సారథ్యం వహించారు.

ఈ కార్యక్రమంలో తాతపూడి బాలస్వామి,తెలగు దేశం మండల అధ్యక్షులు వెలగం సూర్యారావు, నిడదవోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు పోలిరెడ్డి వెంకట రత్నం,తదితరులు పాల్గొన్నారు. మంత్రి కందుల దుర్గేష్ ద్వారా ముంపు గ్రామాలలోని 1000 కుటుంబాలకు నిత్యవసర సరుకులు బియ్యం, కందిపప్పు, మంచి నూనె, చింతపండు, టీ పొడి తదితర సామాగ్రి పంపిణీ చేశామని ఫాదర్ ఇమ్మానుయేల్ తెలిపారు.

ఎన్.టి.ఆర్ జిల్లాకు ఆహారం,పాలు,స్నాక్స్ పంపిణీ

- తమ్మిలేరు,ఎర్రకాలువ,గోదావరి వరదల నేపద్యంలో అప్రమత్తత

ఏలూరు,మేజర్‌న్యూస్: జిల్లాలో తమ్మిలేరు, ఎర్రకాలువ వరద ఉధృతితోపాటు గోదావరి వరదకు సంబంధించి రేపు సాయంత్రానికి మొదటి ప్రమాద హెచ్చరిక వచ్చే అవకాశాలు ఉన్నందున జిల్లా యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం సాయంత్రం ఎన్.టి.ఆర్ జిల్లాకు ఆహార పొట్లాలను సరఫరా చేసే ఏర్పాట్లను జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు. స్థానిక గవరవరం, సెయింట్ ఆన్స్ స్కూల్ దగ్గర పులిహోర తయారీ, గోకుల కళ్యాణ మండపంలో వెజ్ బిర్యానీ, కట్టా తయారీ, పత్తేబాద్ లోని క్యాటరింగ్ లో వెజ్ బిర్యాని, టమాటా బాత్ తయారి ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆహార పొట్లాలను విజయవాడకు ప్రత్యేక వాహనంలో తరలించే కార్యక్రమంలో పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ వరదలు నేపద్యంలో ఎన్.టి.ఆర్. జిల్లాలో బాధితులకు ఆహారం అందించేందుకు ముఖ్యమంత్రి చేసిన సూచనకు మనకు సమీప జిల్లాలో బాధితులను ఆదుకునే బాధ్యత మనపై ఎంతో ఉందని అన్నారు. అందుకు తగిన విధంగానే సోమవారం ఉదయం 7గంటలకే 1లక్ష పాల ప్యాకెట్లను గన్నవరం విమానాశ్రయానికి చేర్చడం జరిగిందన్నారు. మధ్యాహ్నం నాటికే 55 వేల ఆహార పొట్లాలను విజయవాడకు చేర్చడం జరిగిందని సాయంత్రంకి మరో 70 వేల ఆహార పొట్లాలను అందిస్తున్నామన్నారు.ఆహారనాణ్యతలో ఎటువంటిరాజీ లేకుండా వెజిటబుల్ ఫలావు, టమాటా బాత్,పులిహోర వంటివి తయారు చేయించడం జరిగిందన్నారు. మరో ప్రక్క డిఎం సివిల్ సప్లయిస్ వారి ఆధ్వర్యంలో 30 వేల బ్రెడ్‌లు తయారు చేయించడం జరిగిందని అన్నారు. మరో ప్రక్కతమ్మిలేరు,ఎర్రకాలువవరద ఉధృతితోపాటు గోదావరి వరద పెరిగే అవకాశాలు ఉన్నందున వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. విజయవాడ కు ఎక్కువ మొత్తంలో ఆహార పొట్లాలు పంపించడంలో ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె ఖాజావలి చాలా భాధ్యత తీసున్నారని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కలెక్టర్ వెంట సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, ఏలూరు ఆర్డివో ఎన్ఎస్ కెఖాజావలి, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, హౌసింగ్‌పిడి ఎ.శ్రీనివాస్,డిఎస్ఓ సత్యనారాయణ రాజు, సిడిపివో కె. పద్మావతి, మున్సిపల్ కమీషనరు భాను ప్రతాప్, తహశీల్దారు శేషగిరి తదితరులు ఉన్నారు.

విజయవాడకు ప.గో.జిల్లా నుండి 80 వేల ఆహార పొట్లాలు

భీమవరం,మేజర్‌న్యూస్: విజయవాడ లో నెలకొన్న వరదల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలు అందగానే పశ్చిమగోదావరి జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి నుండి యుద్ధ ప్రాతిపదికన ఆహారాన్ని తయారు చేయించి రాష్ట్రంలోనే అత్యధికంగా 50 వేల ఆహార పొట్లాలను సోమవారం మధ్యాహ్నంకు, రాత్రికి మరో 30 వేల ఆహార పొట్లాలు విజయవాడకు చేరేలా పశ్చిమగోదావరి జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టి ప్రత్యేక వాహనాల ద్వారా పంపడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. భారతీయ విద్యా భవన్ గోదావరి విద్య వికాస్ చైతన్య సొసైటీ, నరసాపురం స్వర్ణాంధ్ర కాలేజ్, తాడేపల్లిగూడెం రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉద్యానవన యూనివర్సిటీ, నిట్ యూనివర్సిటీ, వాసవి ఇంజనీరింగ్ కాలేజ్, శశి ఇంజనీరింగ్ కాలేజ్,భీమవరం విష్ణు కాలేజిలసహాయసహకారాలతోఆహారపదార్థాలను తయారు చేసి అందివ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా యంత్రాంగం నిరంతర పర్యవేక్షణతో విజయవాడకు సకాలంలో ఆహార పొట్లాలను అందించడం సాధ్యపడిందన్నారు.

విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో విద్యుత్ సంస్థలో పని చేస్తున్న మీటర్ రీడర్స్‌కు ఎస్ క్రో పద్ధతి ద్వారా వేతనాలు చెల్లించాలని కోరుతూ ఏపీ మీటర్ రీడర్స్ వర్కర్స్ యూనియన్ సోమవారం జిల్లా ఎస్‌పికి వినతి పత్రం సమర్పించారు. 2024 మార్చ్ ఏడో తేదీన విద్యుత్ సంస్థ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ మీటర్ రీడర్స్కు డిస్కొం పరిధిలో ఉన్న వారందరికీ ఎస్ క్రో ఎకౌంటు ఓపెన్ చేయమని ఆదేశాలు ఇచ్చినప్పటికీ కాంట్రాక్టర్లు ఓపెన్ చేయలేదని ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఓ శ్రీనివాసరావు కేనాగేశ్వరరావు,కే నాగమల్లేశ్వరరావు ఆరోపించారు. ఏపీ డిసిఎల్ పరిధిలో ఉన్న పశ్చిమగోదావరి తూర్పుగోదావరి విశాఖపట్నం విజయనగరం శ్రీకాకుళం జిల్లాలలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్‌కు ఎస్ క్రో ఎకౌంటు ఓపెన్ చేయకపోతే సెప్టెంబర్ నెలలో మేటర్ రీడింగ్‌లుచేయలేమనివారు విద్యుత్‌ఎస్పీకి తెలియజేశారు. తక్షణమే విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఎస్‌క్రొ అకౌంట్స్ ఓపెన్ చేసేలాగా కాంటాక్ట్స్ స్పష్టమైన ఆదేశాలు విద్యుత్ శాఖ అధికారులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

ఘనంగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

కలిదిండి,మేజర్‌న్యూస్: కలిదిండి మండలం మద్వానిగూడెంలో ముఖ్య అతిథిగా టిడిపి నాయకుడు జక్కుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు కురేళ్ళ తంబి డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కొంతమంది వితంతువులు, వృద్ధులకు 5కేజీల బియ్యం ను పంపిణీ చేశారు. అనంతరం తంబి మాట్లాడుతూ జనసేన అధినేతఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌జన్మదిన సందర్భంగా ఆయన పిలుపు మేరకు పేదలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో నాకు ఉన్నంతలో కొంత వృద్ధులకు, వితంతువులకు అందిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు గరికి ముక్కుల నరేష్, వట్టిప్రోలు ఆనంద్, గరికిముక్కుల మనోజ్, గరికిముక్కుల సన్నీ,గొల్లకళ్యాణ్,గొల్ల చంద్రపాల్, కురేళ్ళ చిరంజీవి, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ : మండలంలోని మల్లవరం లంకగ్రామంలో వాటర్ ట్యాంక్ పైన గ్రామానికి చెందిన దళితలు అంబేద్కర్ ఫ్లెక్స్‌ని గత కొన్ని ఏళ్ళుగా పెడుతున్నారు. సోమవారం పవన్ కల్యాణ్ పుట్టినరోజు కావడంతో గ్రామానికి చెందిన జనసేన నాయకులుఅంబెద్కర్ ఫ్లెక్స్ ని తీసి పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అంబేద్కర్ చిత్రపటం తొలగించిన చోట తిరిగి ఏర్పాటు చేయాలని దళిత సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. అంబేద్కర్ చిత్రపటం తొలగించిన వ్యక్తి పై కేసు నమోదు చేయాలని కోరారు. పోలీసులు జోక్యం చేసుకుని అదే స్థానంలో అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేయించారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. నియోజకవర్గ మాలల ఐక్య వేదిక నాయకులు కాకిలేటి ఆనంద్ కుమార్(మధు)పిల్లి నవరత్నం,నల్లి జేవీ.ఆర్.కోల్లా బత్తుల రవి,డి.హెన్రీ,నేతల రమేష్,కోల్లా బత్తుల ఆనంద్ రావు,గ్రామ సర్పంచ్ గొట్టు ముక్కల సుజాత గారు,మెడిది ప్రభకార్,దీపాటి శ్రీను రూరల్ ఎస్.ఐ. సురేష్,రూరల్ సి ఐ దుర్గా ప్రసాద్ పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు.

భీమవరంలో పవన్ డయాలసిస్ సెంటర్

- కృష్ణా నది వరద బాధితులకు నిధులు సేకరణ
- 60 ఎకరాల్లో ప్రభుత్వ కార్యాలయాన్ని ఒకే చోట ఏర్పాటు చేస్తాం

భీమవరం,మేజర్‌న్యూస్: జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా భీమవరంలోని ప్రభుత్వాసుపత్రి లోని మూడోఅంతస్తులో నూతనడయాలసిస్‌సెంటర్‌ను ప్రారంభిస్తున్నామని, నెలరోజుల్లోనే పూర్తి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకుని వస్తామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడారు. ఈ డయాలసిస్ కు పవన్ కళ్యాణ్ అనే నామకరణంతో నెలరోజుల్లో ప్రారంభిస్తామని, ఉచితంగా వైద్యసేవలను అందిస్తామని అన్నారు. ఈ ఐదేళ్ల భీమవరం నియోజకవర్గంలోని ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు వాళ్ళ పీజులకు దాతల సహకారంతో ఆర్థిక సహకారం అందిస్తామని, ఇటీవలే 10 మంది విద్యార్థులకు రూ.50 వేలు చొప్పున దాతల సహకారంతో అందించామని, విద్యకు నోచుకోలేని విద్యార్థులకు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. భీమవరం ఇప్పుడు జిల్లా హెడ్ కోర్టర్ అయ్యిందని, గతంలో జిల్లా కలెక్టరెట్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తామన్నా జీవోను రద్దు చేసి 60 ఎకరాలను సేకరించి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండేలా ఏర్పాటు చేస్తామని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ లతో చర్చించి 60 ఎకరాలను సేకరిస్తామని అన్నారు.వచ్చే ఏడాది మార్చి నాటికి టిడ్కో ఇళ్లు అందిస్తామని,గత ప్రభుత్వంప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్, టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, బండి రమేష్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, సుంకర రవి, వానపల్లి సూరిబాబు, కారుమూరి సత్యనారయణ మూర్తి, భీమాల శ్రీరామ్మూర్తి, కూటమి నాయకులు వీర మహిళలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కూటమితోనే రాస్ట్రాభివృద్ధి సాధ్యం

- టి.నర్సాపురం మండల సమస్యల పరిష్కారానికి కృషి
- జనసేన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే బాలరాజు

టీ.నర్సాపురం,మేజర్ న్యూస్ : కూటమితోనే రాస్ట్రాభివృద్ధి సాధ్యం అని శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. జనసేన మండలపార్టీ అధ్యక్షులు అడపా నాగరాజు, పోగ్రామింగ్ కమిటి సభ్యులు సీ హెచ్ నవీన్ ఆద్వర్యంలోసోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా శాఖ మంత్రి,జనసేన పార్టీ అధినేత,జనహృదయ నేత పవణ్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తొలుత టి నరసాపురం గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లిని దర్శించుకొని అనంతరం ప్రదానసెంటర్లో వంటిపల్లి రాంబాబు భవనంలో జన సైనికులు నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం శివాలయం కళ్యాణ మండపంలో సుమారు 30కేజీల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. హ్యాపి బర్త్డే పవణ్కళ్యాణ్ అంటూ నినాదాలతో సభా ప్రాంగణం మారుమోగింది. జనసైనికులు సాయిస్ఫూర్తి మల్టిస్పెషాలిటీ హాస్పటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలొ దాతలకు అభినందనలు తెలిపారు. రక్తదాతలకు వాసవిక్లబ్ వారు అందించిన ఓ ఆర్ ఎస్ బాటిళ్లను పంపిణి చేసారు. శాసనసభ్యులు చిర్రి బాలరాజు పై,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై మరీదు నాగేశ్వరరావు రాసిన పాటలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం చిర్రి బాలరాజు రచయిత నాగేశ్వరావునీ దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. స్థానిక శివాలయంలో వేదపండితుల ఆశీర్వచనాలలతోపాటుఆలయ మర్యాదగా శాసనసభ్యులవారిని ఆలయ కమిటీ వారు శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. బీజేపి నాయకులు చాట్రాతి యుగంధర్ ఇంటివద్దఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపోలవరం నియోజకవర్గంలో టీనర్సాపురంమండలాన్నిఎప్పుడు మరువలేనని త్వరలో అభివృద్ధిఎలా ఉంటుందో చేసి చూపిస్తాననిఅన్నారు.ముఖ్యంగా టీ నర్సాపురం మండలంలో చాలా సమస్యలు నా దగ్గరికి వచ్చాయని అన్ని సమస్యలకు త్వరలో చెక్ పెడతానని ముఖ్యంగా ఎర్ర కాలువ బండి రేవువద్ద నూతనంగా బ్రిడ్జి నిర్మించాలని రైతులు తనకు వినతి పత్రం ద్వారా తెలియపరిచారని ఆ సమస్యని త్వరలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. చింతలపూడి టి నర్సాపురం రోడ్డు కూడా వర్షాకాలం తర్వాత పనులు ప్రారంభిస్తామని ,అలాగే బిజెపి తెలుగుదేశం జనసేన కూటమిలో పోలవరం ప్రాజెక్టు త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి మురళి భార్య అనారోగ్య కారణంగా చనిపోవడంతో మురళి ఇంటి వెళ్లి ధైర్యం చెప్పి పరామర్శించారు.

– నల్లూరి వెంకట చలపతిరావు వితరణ –

మాజీ జెడ్పిటిసి సభ్యులు నల్లూరి వెంకట చలపతిరావు సొంత నిధులతో ఫార్మసీ చదువుతున్న విద్యార్థినికి 65 వేల రూపాయల చెక్కుని ఎమ్మెల్యే బాలరాజు కలిసి విద్యార్థినికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశ పార్టీ కార్యదర్శిజయ్యవరపు శ్రీరామమూర్తి,మండల తెలుగుదేశపార్టీ అధ్యక్షులు నాయుడు రామకృష్ణ, బిజెపిమండల అధ్యక్షులు హరిబాబు, దామిశెట్టి కేశవరావు, అద్దంకి జగ్గారావు, నాగబాబు, జయవరపు వెంకటేశ్వర రావు, శ్రీనివాస్,కొల్లిరమేష్,తోపాటు జనసైనికులు కరాటం సాయి,రవి కుమార్ ,పాలేటి సత్యనారాయణలతో పాటు కూటమి నాయకులు కార్యకర్తలుఅభిమానులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్లాంటేషన్ సంరక్షణ భేష్ - ఫారెస్ట్ సిబ్బందిని అభినందించిన డీఎఫ్ఓ రవీంద్ర దమ

జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్: మండలంలోని కామయ్యపాలెం సెక్షన్‌లో 10 హెక్టార్లలో వేసిన మారుజాతి ప్లాంటేషన్‌ను జిల్లా ఫారెస్ట్ అధికారి రవీంద్ర ధామ సోమవారం సందర్శించి పరిశీలించారు.ప్లాంటేషన్ పై సిబ్బంది పర్యవేక్షణ సంతృప్తికరంగా ఉందని వారిని అభినందించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరిన్ని ప్లాంటేషన్ లు చేసే దిశగా ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డి.ఎఫ్.ఓ వెంకటసుబ్బయ్య, జంగారెడ్డిగూడెం ఎఫ్.ఆర్.ఓ ఎస్. కే.వల్లి, సెక్షన్ స్టాప్ బి. దినేష్, బి.ఎస్ పండు పాల్గొన్నారు.

డా.వైఎస్ఆర్‌కు నివాళులు అర్పించిన చింతలపూడి వైసిపి నేతలు

చింతలపూడి,మేజర్‌న్యూస్: చింతలపూడి ఫైర్ స్టేషన్ సెంటర్‌లో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వైసీపీ కన్వినర్ కంభం విజయరాజు. వీరితో పాటు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జానకిరెడ్డి, జడ్పీటీసీ నీరజ, ఎంపీపీ రాంబాబు వైఎస్ఆర్సిపి అభి మానులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు విజయ రాజు మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల పాలిటీ దేవుడు, అపరభగీరదుడు పోలవరం ప్రాజెక్ట్ మొదలు పెట్టి ఎన్నో లక్షల మంది రైతుల పొలాలకు నీరు అందిచారని కొనియాడారు. అలాంటి మహానాయకుడు కుమారుడు జగన్ మోహన్ రెడ్డి పెట్టిన వైసీపీ పార్టీ నీ బలోపేతం చేసి రాబోయే రోజుల్లో ప్రజలకు అండగా నిలబడి తిరిగి అధికారం సాధిద్దం అని తెలిపారు.

డిప్యూటీ సీఎం పుట్టినరోజున మెడికల్ క్యాంపులు అభినందనీయం

– ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జంగారెడ్డిగూడెం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం పుట్టినరోజు కావడంతో మమత హాస్పిటల్ సాయిస్ఫూర్తి హాస్పటల్ వారు వేరువేరుగా మెడికల్ బ్లడ్ డొనేషన్ క్యాంపులను ఏర్పాటు చేశారు. శాసనసభ్యులు పర్యటనలో భాగంగా ముందుగా జంగారెడ్డిగూడెం మండలం పుట్లగట్ల గూడెంలో జనసేన నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్‌లో పాల్గొని తదుపరి జంగారెడ్డిగూడెం పట్టణానికి చేరుకున్నారు. పట్టణంలో జనసేన నాయకులు ఏర్పాటుచేసిన కేక్ కటింగ్‌తో పాటు జనసేన నాయకులు వ్యక్తిగతంగా వృద్ధులకు పెన్షన్లతోపాటు 25 కేజీల బియ్యంతో పాటు దుప్పట్లు ఫ్రూట్స్ తదితర కార్యక్రమాలను రిబ్బన్ కట్ చేసి శాసనసభ్యులు చేతుల మీదుగా జనసేన నాయకులు డాక్టర్లు ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శాసనసభ్యులు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పుట్టినరోజున ఇటువంటి ఉచిత మెడికల్ క్యాంపులు మంచి కార్యక్రమాలను ఏర్పాటు చేసిన మమత హాస్పిటల్ తో పాటు సాయిస్ఫూర్తి హాస్పటల్ యాజమాన్యాన్ని జనసేన నాయకులను కార్యకర్తలను తదితరులను శాసనసభ్యులు రోషన్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు కరాటం రాంబాబు,మేక ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఉంగుటూరు,మేజర్‌న్యూస్ : భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఉంగుటూరు మండలం కైకరంలోని ప్రజాసంఘాల కార్యాలయం వద్ద భారీ వర్షాలు-పంట నష్టాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు మాట్లాడారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన జిల్లాలో అనేక ప్రాంతాలలో పంటలు ముంపునకు గురై అన్నదాతలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

వరి, మొక్కజొన్న,పత్తి,మిర్చి,కూరగాయలు, మినుము, పెసర తదితర పంటలకు నష్టం వాటిల్లిందని చెప్పారు.పంట నష్టాలను వెంటనే నమోదు చేసి రైతాంగానికి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

మహనీయుల చిత్ర పటాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతమనేని

పెదవేగి,మేజర్ న్యూస్ : పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా భారీ సంఖ్యలో మహనీయుల చిత్ర పటాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. విజయిరాయి గ్రామంలో వేడుకల్లో పాల్గొన్నారు. జన సేన ఇంచార్జీ ఘంటసాల వెంకట లక్ష్మి సహా పలువురు జనసేన నాయకులు, సైనికులు,వీర మహిళలు,కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి సంబరాల్లో పాల్గొని కేక్ కట్ చేసి, మొక్కను నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

కలిదిండి,మేజర్ న్యూస్: హరిత ఆంధ్ర కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం అంటూ నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆయన పుట్టినరోజు పురస్కరించుకొని, జనసేన పార్టీ నాయకులు కలిదిండి ఈ ఎం హై స్కూల్ ను ఎంచుకొని, కలిదిండి ఈ ఎం హై స్కూల్ లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ సాన. వెంకట రామారావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌కి ముందుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం వృక్షో రక్షతి రక్షితః, చెట్లను మనం కాపాడితే అవి మనలను కాపాడుతాయి మొక్కలు మనకు అవసరమైన వాయువులని ఇస్తాయి మానవాళి అభివృద్ధిలో మొక్కలు ఎంతో కీలకమైన పాత్ర వహిస్తాయని అందుకే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ కె.జె. పాండు రంగారావు,జనసేన పార్టీ నాయకులు చలపతి, కాళ్లపాలెం బుజ్జి,చిట్టూరి. రవీంద్ర ,మరియు విద్యార్థులు జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అద్వానంగా తయారైన టీ.నరసాపురం రోడ్లు బాగు చేపించండి

– శాసనసభ్యులు చిర్రి బాలరాజుకు వినతి

టి.నర్సాపురం,మేజర్ న్యూస్: గెలుపు అనంతరం తొలిసారి టీ. నర్సాపురం సందర్శించిన సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజును శాలువాతో ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం ఆయనకు సమస్యలతో కూడిన వెనక పత్రాన్ని అందచేశారు.భారీ వర్షాలకు చింతలపూడి ం టి. నరసాపురం ప్రధాన రహదారితో పాటు మండలంలోని పలు రహదారులు అద్వానంగా తయారయ్యాయని రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టాలని కోరారు.టీ. నర్సాపురం చిరు వ్యాపారులు గ్రామస్తుల సంతకాల సేకరణతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా టి నరసాపురం చెందిన సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ చింతలపూడి టీ నర్సాపురం ప్రధాన రహదారి అధ్వానంగా తయారైందని,ఈ రోడ్డులో ప్రయాణించాలంటే ద్విచక్ర వాహనదారులకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయనిఅన్నారు. తాత్కాలిక మరమ్మత్తుల్లో భాగంగా గుంతలు పూడ్చాలని, వర్షాల అనంతరం రోడ్డు వెడల్పు తో పాటు పక్కా రోడ్డు గా అభివృద్ధి చేయాలనికోరారు. దీంతోపాటు మండల పరిధిలోని గండిగూడెం, జీలుగుమిల్లి ,బండి వారి గూడెం,మక్కినవారిగూడెం చింతలపూడి రోడ్లతో పాటు టీ నర్సాపురం సెంటర్ నుండి బంధం చర్ల రోడ్డులో సినిమా హాల్ సెంటర్ వరకు సిసి రోడ్డు నిర్మించాలని గండి చెరువు వరద చాకిరేవు చెరువులోకి మళ్లించి వరద ముంపు నుండి ఎర్ర



చెరువు వాసులకు రక్షణ కల్పించాలని, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టీ నర్సాపురం గ్రామస్తులు మాదంశెట్టి ప్రభాకర్, వంటిపల్లి సత్యనారాయణ, సురేష్, రాంబాబు, బచ్చు బాబు, మల్లికార్జునరావు, కోటేశ్వరరావు, ఎస్ డి అబ్దుల్లా, హుమాయున్, బత్తుల నాగేశ్వరరావు, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొల్లేరు ముంపు గ్రామాల్లో ఎమ్మెల్సీ జయమంగళ పర్యటన

మండవల్లి, మేజర్ న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కొల్లేరు గ్రామాలు ముంపుకు గురికావడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ సోమవారం మండవల్లి మండలంలోని మనుగులూరు గ్రామంలోని పెద్దఎడ్లగాడి వంతెన వద్ద ఎగువ నుండి వస్తున్న నీటి ఉధృతిని పరిశీలించారు. అనంతరం పెనుమాకలంక గ్రామానికి వెళ్లే రహదారి ముంపుకు గురై రాకపోకలు స్తంభించడంతో మండవల్లి తాసిల్దార్ కు ఫోన్ చేసి గ్రామస్తుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా బోట్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ ఆదేశించారు.ఎగువ ప్రాంతం నుంచి కొల్లేరుకు భారీ వరద నీరు వస్తున్న తరుణంలో లంక గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని జయమంగళ సూచించారు.

మున్సిపల్ కమిషనర్‌గా అంజయ్య

నర్సాపురం,మేజర్న్యూస్ : పురపాలక సంఘం కమిషనర్‌గా ఎం.అంజయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన డాక్టర్ కే వెంకటేశ్వరరావు పదోన్నతపై వెళ్లిన విషయం తెలిసిందే. అంజయ్యపుట్టపర్తి పుర పాలక సంఘం నుండి బదిలీ పై వచ్చి భాద్యతలు స్వీకరించారు. మునిసిపల్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో మంచి సేవలు అందిస్తానని,త్వరలో పురపాలక సంఘం అన్ని విభాగాలతో విడివిడిగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీ.ఇ రమేష్,మేనేజర్ నిర్మలా కుమారి,సి.1 జీ. అరుణ కుమారి,ఆర్ఓ,రామారావు ఆర్.ఐ నానాజి,సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

నూజివీడు,మేజర్ న్యూస్: నూజివీడు పట్టణంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.. నూజివీడులో మొదటిసారి భారీ వర్షాలకు చెరువులు పొంగి 100కు పైగా కుటుంబాలు వరద ప్రభావం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవడంతో నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణి బాబు ఆ కుటుంబాలను పరామర్శించి వారికి నిత్యవసర వస్తువులు అందజేశారు. ఆ కుటుంబాలకు జనసేన పార్టీ తరఫున అండగా ఉంటామని వరద ప్రభావిత కుటుంబాలకు న్యాయం జరిగేలా మంత్రి కొలుసు పార్థసారధితో మాట్లాడి ప్రభుత్వం నుండి సహాయం అందేలా చేస్తానని తెలిపారు.. అనంతరం నూజివీడు పట్టణంలో 2వేలు పైగా మొక్కలను పంపిణీ చేసి స్వయంగా విజయవాడ రోడ్లో మొక్కలను నాటడం జరిగింది.. అలాగే నూజివీడు పట్టణంలోని కృష్ణ విలాస్ ఫంక్షన్ హాల్‌లో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మెగా సీనియర్ అభిమానులు కస్తూరి రాము, జగన్ జనసేన పార్టీ నాయకులు తోట వెంకట్రావు, బొబ్బిలి శ్రీకాంత్, పాశం నాగబాబు, సూరిశెట్టి శివ ,గోంగాడ ఉమా, అనంతనేని శ్రీనివాస్, గొల్లపల్లి శ్రీకాంత్, జక్కుల లక్ష్మి, ఇమ్రాన్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

దేశం నాయకులకు ప్రశంసా పత్రాలు

నర్సాపురం,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ యాప్‌ను ఉపయోగించి గత ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు తెలియజేయడంలోనూ, ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన పలువురికి ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ప్రశంసా పత్రాలు అందించారు. సోమవారం పార్టీ కార్యాలయంలోసమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గం లోనే 1,2,3,4, స్థానాలలో నిలిచి తెలుగుదేశం పార్టీ తరపున గుర్తింపు తెచ్చుకున్నా జక్కం వెంకయ్య జక్కంశెట్టి బాలాజీ, పెమ్మడి శశిదేవి, ఎం.డి.మౌలాలి ఖాన్ లకు ఈ పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షుత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్,పట్టణ అధ్యక్షులు జక్కంశ్రీమన్నారాయణ,పట్టణ ప్రధానకార్యదర్శికొల్లు పెద్దిరాజు,నర్సాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు,మండల కార్యదర్శి అందేరామకృష్ణ,బస్వాని నాగమణి,సినియర్‌నాయకులు అధికారి అనంతరామారావు, జోగి రాధాకృష్ణన్,తుమ్మలపల్లి లక్ష్మీ నారాయణ,శంకరపు వెంకటేశ్వర్లు,షేక్ హుస్సేన్, కోరాడ పాపారావు, దొంగ పద్మారావు,జి.రామకృష్ణ, శృంగరకవి శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నప్పుడు సహాయం చేయడం ప్రశంసనీయం

జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : ఆపదలో ఉన్నప్పుడు సాటి మనిషిగా స్పందించి సహాయం చేయాలని జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర అన్నారు.జంగారెడ్డిగూడెం ఛాంబర్ అఫ్ కామర్స్ ఆధ్వర్యంలో విజయవాడ వరద భాధితులకు పలు రకాల ఆహార పదార్థాలను పంపారు. ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలో వ్యాపారులు దుప్పట్లు, బిస్కట్లు, అగ్గిపెట్టెలు, కొవ్వొత్తులు, పండ్లు, కూల్ డ్రింక్స్, ఇతర నిత్యావసర సరకులను పంపారు. సీటివో బి. వినోద్ కుమార్, డిఎస్పి విజయవాడ వరద భాదితులకు తరలించారు. సుమారు. రూ. 1.50 లక్షల విలువైన వస్తువులను పంపినట్లు ఛాంబర్ అఫ్ కామర్స్ సభ్యులు వెల్లడించారు. సుబ్రహ్మణ్యం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆపిల్స్‌ను అందజేశారు.కార్యక్రమంలో అధ్యక్షులు వందన వెంకటేశ్వరావు ఉప్పల గంగాధర్ రావు బలరాం రాంబాబు దోబ గుంట్ల బాపిరాజు సొలస శ్రీనివాసరావు,దారా రవి శ్రీనివాసరావు, గొల్లపూడి శ్రీనివాసరావు, వసంత్ కుమార్ కిరాణా అసోసియేషన్ క్లాత్ మర్చంటు ఫాన్సీ అసోసియేషన్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ గోల్డ్ అసోసియేషన్ సిమెంట్ మెడికల్ అసోసియేషన్ ఓ బి వినోద్ కుమార్ కొప్పుల సత్యనారాయణ అనిపూడి వెంకటేశ్వరరావు సిటిఓ సిబ్బంది పాల్గొన్నారు.

ముంపుబారిన పడిన వరిపైర్లపై ఆందోళనలో రైతులు

ముదినేపల్లి,మేజర్ న్యూస్ : అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరిపైర్లు ముంపుబారిన పడ్డాయి. ఇంకా రెండు రోజులు ఇదేవిధంగా వర్షం పడితే నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముదినేపల్లి మండలంలో ఈ ఖరీఫ్ సీజన్లో 30 వేల ఎకరాలు వరిసాగు చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా వడాలి,పెదకామనపూడి, చినకామనపూడి ,చిగురుకోట,కోమర్రు గ్రామాలలో వెదజల్లు వరి నీటితో ముంపుకుగురైంది.వణుదుర్రు,ఊటుకూరు ,దేవపూడి గ్రామాల్లో సుమారు 2వేల ఎకరాలు జలదిగ్బంధంలో ఉందని మండల వ్యవసాయ శాఖాధికారి వేణుమాధవ్ తెలిపారు. రెండు రోజులు వర్ష ప్రభావం తగ్గితే నీరు బయటికి పోయి నష్టం ఉండదని రైతులు ఆందోళన చెందవద్దని వివరించారు.

పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

– శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు,జనసైనికులు సారధ్యం

భీమడోలు,మేజర్న్యూస్ : జనసేన పార్టీఅధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని భీమడోలు మండలంలో జనసేన పార్టీ కార్యకర్తలు,నాయకులు,అభిమానులు సోమ వారం పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు పాల్గొనగా, అతిథిగా పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తవట్టిపవన్, హాజరయ్యారు. భీమడోలు, కురెళ్ళగూడెం గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో సొసైటీ మాజీ అధ్యక్షులు గన్ని నాగగోపాలరావు పాల్గొన్నారు.

భీమడోలు కార్యక్రమా లను జనసేన పార్టీ మండల నాయకులు పత్తి మదన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలోభాగంగా పూళ్ళ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులకు దుస్తులను పంపిణీ చేశారు. భీమడోలులో పత్తి మదన్ ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డు మరమ్మతు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. మరమత్తు పనుల్లో

పాల్గొన్నారు. వివిధ ప్రాంతాలలో కేక్ లను కోసి, మొక్కలను పాతారు. స్థానిక స్వచ్ఛంద సంస్థ సత్యం ఫౌండేషన్ తరపున భీమడోలు గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు రైన్ కోట్లు,ఇతర సామాగ్రి పంపిణీ చేశారు. ఎన్నారై పూజారి రాకేష్ ఆర్థిక సహాయంతో విద్యార్థులను ప్రోత్సహించే క్రమంలో భీమడోలు హైస్కూల్లో గత పదవ తరగతి పరీక్షలకు హాజరై అత్యధిక అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థికి దాత తరపున షీల్డ్,మూడు వేల రూపాయల నగదును శాసనసభ్యులు అందజేశారు .పాతూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుండుగొలను గ్రామంలో జనసేన పార్టీ నాయకులు వగ్వాల భాస్కర్, కాళీ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని దివ్యాంగులకు బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. జనసేన పార్టీ పతాకాన్ని ఎగరవేశారు.

విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న వైయస్సార్

– ఆరోగ్యశ్రీ ద్వారా పునర్జన్మ – విద్యార్థులకు ఫీజు రియిబర్స్‌మెంట్

కైకలూరు,మేజర్న్యూస్: వైస్సార్సీపీ మాజీ శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ కైకలూరు లోని సంత మార్కెట్ వద్ద ప్రజా హృదయ నేత ఉమ్మడి ఏపీ మాజీ దివంగత ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నాయకులతో కలసి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎన్ఆర్ మాట్లాడుతూ భౌతికంగా రాజశేఖర్ రెడ్డి మనకి దూరమయినా అయన చేసిన సేవలు ప్రజా హృదయంలో ఎప్పుడు స్థిరస్థాయిగా ఉన్నాయని, వారిని స్మరించుకుంటూ ఆయనకు ఇవే మా ఘన నివాళులు. అటువంటి మహానుభావుని ఆశయాలను వణికిపుచ్చుకున్న నాయకుడు జగన్ వీరినాయకత్వంలో పని చెయ్యటం నా అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. నాపై నమ్మకం పెట్టి ఇచ్చిన ఏలూరు జిల్లా అధ్యక్షునికి పదవితో జిల్లాలో అన్ని నియోజకవర్గ నాయకులను కలుపుకొని వారిలో ఉత్సాహం నింపుతు పార్టీని ముందుకు తీసుకువెళ్తానని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ జయ మంగళ మాట్లాడుతూ ఆయన హయాంలో ప్రజా ప్రస్థానం పాదయాత్రలో రైతుల కష్టాలు చూసి చలించిపోయారు. దేశానికే వెన్నుముక వ్యవసాయమేనని బలంగా విశ్వసించి సాగు నీటి

ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టుతూ జలయజ్ఞం ప్రారంభించిన మహా వ్యక్తి అని కొనియాడారు. ఎన్నో ప్రజా ప్రయోజనాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన రాజశేఖర్ రెడ్డిని స్మరించుకోవడం మనందరి బాధ్యతని అన్నారు. అనంతరంఅల్పాహారం పులిహోరను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్,రామిశెట్టి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు, మొట్రూ ఏసుబాబు,చేబోయిన వీర్రాజు, గంట సంధ్య, రాష్ట్ర నాయకులు సయ్యపురాజు గుర్రాజు, ఈడే వెంకటేశ్వరరావు, ఉచ్చుల చిన రాజు,నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాల కరపత్రాలు విడుదల

నర్సాపురం రూరల్,మేజర్న్యూస్: ఈనెల 22,23, 24 తేదీల్లో నరసాపురంలో జరిగే సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాల కరపత్రాలను సోమవారంలక్ష్మనేశ్వరంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీనాయకుడు కవురు పెద్దిరాజు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగిన నివాస ప్రాంతాల్లో నీటిని బయటకు తోడించి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా గ్రామాల్లో తక్షణం పారిశుధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. బొక్కా శ్రీనివాసరావు ఇంటి వద్ద సిపిఎం పార్టీ నరసాపురం మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో పెద్దిరాజు మాట్లాడుతూ త్రాగునీరు కాలుష్యం,పరిసరాల అపరిశుభ్రత వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.క్లోరినేషన్ సక్రమంగా లేకపోవడం,ఫిల్టర్ బెడ్లు పాడైపోవడం వల్ల లక్ష్మణేశ్వరం త్రాగునీటి చెరువు నుండి సరఫరా అయ్యే నీరు చాలా కాలం నుండి త్రాగడానికి యోగ్యంగా లేదని ఆయన అన్నారు. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గుత్తుల శ్రీరామ్మూర్తి అధ్యక్షత వహించారు.సమావేశం అనంతరంఈనెల 22,23,24 తేదీలలో నరసాపురంలో జరిగే పార్టీరాష్ట్రస్థాయి సమావేశాల కరపత్రాలను ఆపార్టీ కార్యకర్తలు విడుదల చేశారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి జల్లి రామ్మోహనరావు, బొక్క శ్రీనివాసరావు,గుబ్బల నాగేశ్వరరావు, వెన్న సింహాచలం, కుక్కల శ్రీరామమూర్తి, గుబ్బల వెంకటేశ్వరరావు,కడలి నాగరాజు పాల్గొన్నారు.

డాక్టర్ వైయస్ స్ఫూర్తితో ఏలూరు జిల్లా వైసీపీ అభివృద్ధికి కృషి

ఏలూరు,మేజర్న్యూస్: ఏలూరులోని ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి వైసీపీ నేతలు నివాళులర్పించారు. ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు కైకలూరు మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు (డిఎన్ఆర్) డాక్టర్ రాజశేఖర్ రెడ్డి సేవలను గుర్తు చేశారు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సారధ్యంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కారుమూరి సునీల్ కుమార్, సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మీ , మామిళ్ళపల్లి జయప్రకాష్, మాజీ ఏఎంసీ చైర్మన్ నెర్సు చిరంజీవి, డిప్యూటీ మేయర్ గుడిదేసి శ్రీనివాస్. డిప్యూటీ మేయర్ ఎన్.సుధీర్ బాబు, మున్నుల జాన్ గురునాథ్, కార్పొరేటర్లు,వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, దళిత జేఏసీ జాతీయ కమిటీ చైర్మన్ పెరికే వరప్రసాద్ రావు రచించిన ‘ అపర భగీరథుడు డాక్టర్ వైయస్’ అనే గ్రంధాన్ని ఆవిష్కరించారు

నర్సాపురంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

నర్సాపురం,మేజర్న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పట్టణం వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, సభ నిర్వహించారు. ఈ సభలో వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముదునూరి ప్రసాద్ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలకు శ్రీకారం చుట్టింది వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. అనంతరం పట్టణం స్టీమర్ రోడ్లో, రైల్వేస్టేషన్ రోడ్లో గల డా.వై.యస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి, పూలమాల వేసి నివాళిలు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ నుండి విజయవాడ వరద బాధితులకు ఆహార పదార్థాలు

ఏలూరు,మేజర్ స్యూస్: వరదల్లో చిక్కుకున్న బాధితులకు ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ నుండి తయారు చేయించి పంపిస్తున్న ఆహార పదార్థాల లారీని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు జండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శాసనసభ్యులు బడేటి చంటి పర్యవేక్షణలో విజయవాడలో వరదల్లో చిక్కుకున్న బాధితులకు ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ నుండి పూటకు పదివేల మందికి భోజనాలు తయారు చేయించి పంపిస్తున్నామన్నారు. సోమవారం మధ్యాహ్నానికి కావలసిన భోజనాలు ఉదయం పంపామన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ఆదేశాల మేరకు శాసనసభ్యులు బడే చంటి పర్యవేక్షణలో ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ నుండి 2 రోజులు పూటకు 10 వేల మందికి ఆహారం పంపిస్తున్నామన్నారు. రాత్రి 11 గంటల నుండి కమిషనర్ మధు ప్రతాప్, అదనపు కమిషనర్ సిహెచ్ చంద్రయ్య దగ్గరుండి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంజనీరింగ్ సిబ్బంది,రెవిన్యూ,మెప్మా,శానిటరీ ఇన్స్పెక్టర్లు,డిఈలు, ఏఈలు, ఆర్ఐలు,పిఓ సెక్షన్ సిబ్బంది అందరు రాత్రి నుండి ప్యాకింగ్ ఏర్పాట్ల చేశారు. శానిటేషన్ పనులు నిమిత్తం ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ నుండి 150 మంది సిబ్బందిని విజయవాడ పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ కొండలరావు పిఓ కృష్ణమూర్తి,కార్పొరేటర్లు జున్నూరు కనక నరసింహారావు,సబ్బన శ్రీనివాసరావు, దేవరకొండ శ్రీనివాసరావు,నున్నా కిషోర్, ఈదిపల్లి పవన్, దారపు తేజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

పాలకొల్లు, మేజర్ న్యూస్: పట్టణంలో పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు, ప్రముఖ హీరో రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు, మారుతి థియేటర్ వద్ద పుట్టినరోజు కేకును కట్ చేసి పలువురికి పంచారు, ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత బన్నీ వాసు తదితరులు పాల్గొన్నారు.

దుబాయ్‌లో పవన్ జన్మదిన వేడుకు హాజరైన నాయకర్

నర్సాపురం,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం,జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఆదివారం ప్రపంచంలోని అనేక దేశాల్లో ఘనంగా నిర్వహించారు. కువైట్, దుబాయ్, మస్కట్, దోహా కటార్ తదితర దేశాల్లో అభిమానులు ఉత్సాహంగావేడుకలు నిర్వహించారు.ఈ ఏడాదిపవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడం, ప్రభుత్వంలో కీలకంగా మారడంతో అభిమానుల్లో జ్యోస్ నెలకొంది. దుబాయ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.దుబాయ్ జనసేన టీం ఆధ్వర్యంలో నిర్వహిం చిన వేడుకలలో నాయకర్ పాల్గొనిఎన్డీఏ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్లో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి తదితర విషయాలను వారికి తెలియజేశారు.

సీనియర్ జర్నలిస్ట్ తండ్రి పోలిశెట్టి అచ్యుతరామయ్య ఇకలేరు

పాలకొల్లు,మేజర్ న్యూస్: ప్రెస్ క్లబ్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ పి.టీ వెంకటేశ్వరరావు తండ్రి పోలిశెట్టి అచ్యుతరామయ్య (89) సేల్స్ టాక్స్ డిపార్ట్మెంట్ నందు సుదీర్ఘ సేవలను అందించారు, పవిత్ర ఆత్మ కు శాంతి కలగాలని కోరుకుంటూ, పోలిశెట్టి కుటుంబ సభ్యులకు, పాలకొల్లు ప్రెస్ క్లబ్, మంత్రి నిమ్మల రామానాయుడు, డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు, అచ్యుత రామయ్య భౌతిక కాయానికి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎం.న్.వి సాంబశివరావు, కోశాధికారి తోట రాంబాబు, సభ్యులు పడాల గోపికృష్ణ, ప్రజాశక్తి రిపోర్టర్లు బాలాజీ నాయుడు, గుడాల బాలాజీ ముత్యాల లక్ష్మీ నరసింహారావు తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు,

ఉచిత వైద్య శిబిరాలు పేదల పాలిట వరాలు

నర్సాపురం,మేజర్న్యూస్ : ఉచిత వైద్య శిబిరాలు పేదల పాలిట వరమని మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు,మాజీఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి చిన్నా, పొత్తూరి రామరాజు,మేకల సతీష్,డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు లు అన్నారు. జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో భీమవరం హస్పటల్ కు చెందిన కార్డియాలజిస్ట్ మద్దాల రాజనాగ మహేష్,నరసాపురం పావని స్కానింగ్ సెంటర్ అండ్ లాబ్స్ వారు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాలను ప్రారంభించి మాట్లాడారు.ఉచితవైద్య శిబిరాలు మారుమూల ప్రాంత ప్రజలకు వరమని అన్నారు. ఈవైద్యశిబిరంలోమద్దాల రాజనాగ మహేష్ తదితర వైద్యులు అందించిన సేవలు అభినందనీయం అన్నారు. శిబిరంలో 1000 మందికి గుండె సంబంధిత వ్యాధులతో బిపి, షుగర్, ఈసిజీ తదితర జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జక్కం బాబ్జి, బొమ్మిడి సునీల్, డాక్టర్ మాధంశెట్టి కోటేశ్వరరావు,వలవల నాని,సంకు భాస్కరనాయుడు, మునుకోటివెంకటేశ్వరరావు,వాతాడి కనకరాజు, బందేల రవీంద్ర,గుబ్బల మార్రాజు,నిప్పులేటి తారకరామారావు,అడ్డాల

నాగేశ్వరరావు,మైల వసంతరావు,కైల సత్యనారాయణ,మల్లిపూడి బాలు, చిట్టిబాబు,అంబటి అరుణ,పోలిశెట్టి నళిని, పిప్పళ్ళ సుప్రజా,వలవల సావిత్రి, మాంద్రు హేమలత,గ్రంధి నాని, పసుపులేటి అభి, గన్నాబత్తుల ప్రసాద్, అడబాల నాని తదితరులు పాల్గొన్నారు.

బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న చైర్ పర్సన్



మొగల్తూరు,మేజర్ న్యూస్ : మొగల్తూరు మండలం ముత్యాలపల్లి లో గల శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారిని మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.నరసాపురం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతోఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం బారసాల, నామకరణ మహోత్సవ లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం బంధుమిత్రులతో విందుని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మోకా సత్యనారాయణ, లంకే యేసురాజు,అద్దంకి ఏసు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు ఆహారం పంపిణీ

అగిరిపల్లి,మేజర్ న్యూస్: విజయవాడ పునరావాస కేంద్రాలలో వున్నవారికి, వరదల్లో చిక్కున్నవారికి అగిరిపల్లి తహసీల్దార్ పిఎన్వి ప్రసాద్,ఇన్చార్జ్ ఎంపీడీవో అబ్దుల్ సలాం ఆధ్వర్యంలో సోమవారం బాధితులకు వాహనంలో ఆహారం పంపించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఏపీఎం బొలగాని రామకృష్ణ, వెలుగు కార్యాలయం సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు మందులు పంపిణీ

నర్సాపురం,మేజర్ న్యూస్ : డ్రగ్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు 50,వేలు ఖరీదు చేసే వివిధ రకాల మందులను అందజేశారు. తణుకు డ్రగ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నం శెట్టి నాగు, కామిశెట్టి నాగబాబు,అంజనా సత్తిబాబు,గుగ్గిళ్ళ సూరిబాబు, మా ఊరి చిన్న సత్యనారాయణ, అల్లంకి ప్రసాద్,సీతారామ రాజు, నాయుడు, రామకృష్ణ,దేవి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేత నాయుడుతో పోలీస్ అధికారుల భేటీ

నర్సాపురం,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్,సంఘ సేవకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడుని పోలీస్ అధికారులు మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఏడవ వార్డులోని ఆయన నివాసంలో ఆదివారం కలసి పలు విషయాలపై రూరల్ సీఐ జి దుర్గాప్రసాద్, రూరల్ ఎస్సై టీవీ సురేష్, మొగల్తూరు ఎస్సై వాసు నాయుడును కలిసిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంకు భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం జీలుగుమిల్లిలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని జనసేన పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పళు ళ, రొట్టెలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి కరాటం సాయి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, జనసేన టౌన్ ప్రెసిడెంట్ కోల మధు, టిడిపి మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయికృష్ణ, మాజీ జెడ్పిటిసి బి రాజబాబు, మాజీ వైస్ ఎంపీపీ గూడపాటి అరుణ్ కుమార్, పద్దం వెంకటకృష్ణ, వీరబత్తుల ధనుంజయరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలలో వైద్య సేవలు

5 పునరావాస కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు

ఏలూరు,మేజర్ న్యూస్ : ఏలూరు జిల్లాలో భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన గ్రామాలలోని పునరావాస కేంద్రాలలో వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.శర్మిష్ఠ చెప్పారు. నూజివీడులోని జిల్లా పరిషత్ బాలికలు,ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలురు హైస్కూల్స్. ఎంపిపి ఎలిమెంటరీ పాఠశాలలో వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెదపాడు మండలం అప్పనవీడు, గోగుంట లలోని పునరావాస కేంద్రాలలో వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 8 మంది వైద్యాధికారులు, 45 మంది వైద్య సిబ్బంది ఇప్పటి వరకు 390 మంది ప్రజలకు వైద్య సేవలందించారన్నారు.

ప్రైవేటు ఆన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నేతగా సత్యేంద్ర

భీమడోలు,మేజర్ న్యూస్ : ఎపి.ప్రైవేటు ఆన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్,ఉంగుటూరు జోన్ అధ్యక్షులుగా భీమడోలు సత్యేంద్ర పాఠశాలకు చెందిన పోలిశెట్టి వెంకట సత్యనారాయణ (సత్యేంద్ర) ఎన్నికయ్యారు. అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం రాత్రి భీమడోలులో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ఎన్నికను చేపట్టారు. దీనిలో భాగంగా అధ్యక్షులతో పాటు కార్యదర్శిగా గొల్లగూడెం సూర్యా పాఠశాలకు చెందిన వేముల చైతన్య, కోశాధికారిగా చెట్టున్న పాడు ఎస్ ఎల్ జి పాఠశాలకు చెందిన వినోద్ ఎంపికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ యలమర్తి రవీంద్ర కుమార్ అభినందించారు.

డా.వైఎస్ఆర్‌కు ఘన నివాళులు

భీమడోలు,మేజర్ న్యూస్ : మండలంలోని పలు గ్రామాలలో సోమవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు వైయస్సార్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు పలువురు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

నీట మునిగిన పంట పొలాలు పరిశీలించిన ఎమ్మెల్యే చింతమనేని

దెందులూరు,మేజర్ న్యూస్ : భారీ వర్షాలు, వరద ముంపు వల్ల పెదపాడు మండలంలో దాదాపు 3వేల ఎకరాల పంటకు పూర్తి నష్టం వాటిల్లిందని,నష్టపోయిన ప్రతి ఒక్క రైతుల గణాంకాలు ప్రభుత్వానికి నివేదించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. రైతాంగం అధైర్య పడకండి,కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా మీకు అండగా ఉంటుందని అన్నారు. పెదపాడు మండలంలోని పలు గ్రామాల్లో వరద ముంపుకు గురైన పంట పొలాలను సోమవారం ఉదయం నియోజకవర్గ కూటమి నాయకులు, రైతులు, అధికార యంత్రాంగంతో కలిసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జన సేన ఇంచార్జీ ఘంటసాల వెంకట లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

విజయవాడకు శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ సౌజన్యంతో ఆహారం,మంచినీరు

ఏలూరు,మేజర్ న్యూస్: భారీ వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న ఎన్టీఆర్ జిల్లాకు ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ సౌజన్యంతో ఏలూరు జిల్లా శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ ఏలూరు జిల్లా నుండి సోమవారం 2వ తేది ఎన్టీఆర్ జిల్లాకు 10 వేల మందికి సరిపడే ఆహార పదార్థాలు,10వేల వాటర్ ప్యాకెట్లను మినీ వ్యాన్ ద్వారా ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి పంపించడం జరిగింది,ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి పోలీసు శాఖ వారు భారీ వర్షాల మూలంగా నిరాశ్రయులైనటు వంటి వారికి ఆహార పదార్థాలు అందించడం వర్షాలు మూలంగా ఇబ్బందులు పడుతున్న వారికి ప్రతి ఒక్కరు సహాయం చేయడం వలన నిరాశ్రయులైనటు వంటి వారికి మునుముందు ఇంకా ఆహార పదార్థాలను సరఫరా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏలూరు శ్రీ సత్య సాయి సమితి కే శశి శేఖర్,పి రామారావు, కే వెంకటేశ్వరరావు,వి సత్య సాయి ,సిహెచ్ గుణరంజన్,ఏ.ఆర్ ఆర్.ఐ పవన్ కుమార్,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు,పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తనయుడు రాజేష్ ఆధ్వర్యంలో విజయవంతమైన రక్తదాన శిబిరం

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా తాడేపల్లిగూడెం మాగంటి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం అయిందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు రాజేష్ పేర్కొన్నారు. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అనే నినాదంతో చేసిన ఈ మెగా రక్తదాన శిబిరం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తాడేపలి ్లగూడెం నియోజకవర్గంలోని జన సైనికులతో పాటు తెలుగుదేశం బిజెపి కార్యకర్తలు నాయకులు సైతం ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారనిఅన్నారు. వివిధ కళాశాలలు పాఠశాలలకు సంబంధించిన యువతతో పాటు మహిళలు యువతులు పెద్ద ఎత్తున రక్తదానం చేయడం ఆదర్శనీయమన్నారు. సుమారు వెయ్యి మందితో రక్తదానం చేయించాలనే తపనతో ప్రారంభించిన ఈ కార్యక్రమం వెయ్యి మందిని దాట వచ్చిననే అభిప్రాయాన్ని వ్యక్తం

చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల బాబ్జి పాల్గొని రక్తదాన శిబిరాన్ని పర్యవేక్షించారు. కార్యక్ర మంలో వివిధ ఆసుపత్రులకు సంబంధించిన వైద్యులు రక్తదానం చేశారు. వివిధ ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులు రక్తదానం చేసి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు.

నీట మునిగిన పంటలను పరిశీలించిన ఉద్యాన, వ్యవసాయ అధికారులు

అగిరిపల్లి,మేజర్ న్యూస్: అల్ప పీడనం వలన గత మూడు రోజులు గా కురుస్తున్న వర్షాలకు నీట మునిగిన ఉద్యాన,వరి పొలాలను మండల ఉద్యాన అధికారి జ్యోతి ప్రియాంక,వ్యవసాయ అధికారి పలగాని చెన్నారావు సోమవారం పరిశీలించారు.మండల పరిధి కనసానపల్లి, ఈదర, కొత్త ఈదర తదితర గ్రామాలలో సందర్శించి కూరగాయ, మామిడి, ఆయిల్ పామ్,వరి,మినుము పంటలను పరిశీలించినారు.ఈ సందర్భంగా ఉద్యాన అధికారి మాట్లాడుతూ నీట మునిగిన పొలాలు దెబ్బతినే అవకాశం ఉన్నందున, రైతులందరూ పొలాల్లో నీరు ఎక్కువగా ఉంటే,బయటకు తీసివేయాలని, నీరు అంతా బయటకు వెళ్లిన తరువాత బూస్టర్ డోసుగా కూరగాయ పంటలకు 19:19:19 లేదా 13:0:45 పోషకాలను ఒక లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున పిచికారీ చేసుకోవాలని తెలిపారు. చిన్న వయసు మామిడి,ఆయిల్ పామ్ మొక్కలకు బూస్టర్ డోసుగా ప్రతి మొక్కకు 500 గ్రాముల యూరియా మరియు 400 గ్రాముల పోటాష్‌ను నీరు మొత్తం బయటకు వెళ్లిన తరువాత వేసుకోవాలని,కూరగాయ పంటలకు తెగుళ్లు సోకకుండా ముందు జాగ్రత్తగా మ్యాంకొజెబ్ లేదా కార్బండిజం మందును 2 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవా లని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ,ఉద్యాన శాఖ సిబ్బంది,ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

పెనుమంట్ర,మేజర్ న్యూస్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మార్టేరు గ్రామంలో జనసేన పార్టీ పెనుమంట్ర మండల అధ్యక్షులు కోయ వెంకట కార్తీక్ అధ్యక్షతన ఆచంట నియోజకవర్గం శాసనసభ్యులు పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు,పర్యావరణ పరిరక్షణలో భాగంగా మార్టేరు జనసేన పార్టీ నాయకులు అడబాల శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో 500 మట్టి గణేష్ విగ్రహ ప్రతిమలు ప్రజలకు అందజేశారు, మార్టేరు గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన నెల్లి వెంకటేశ్వరరావు కుటుంబానికి అడబాల శ్రీనివాస్ 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ, మండల సంయుక్త కార్యదర్శి వినుకొండ తేజస్



రామానాయుడు, భావన చందు నాగేశ్వరరావు, నెలమూరు జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు నాగరాజు అప్పల నరసింహరాజు, నాగ శ్రీను, జన సైనికులు మార్టేరు, నెగ్గిపూడి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

మద్యం ప్రైవేటీకరణ చేస్తే మా ఉద్యోగాలకు గ్యారెంటీ ఏమిటి ?

– ఆచంట నియోజకవర్గ, బేవరేజర్స్,సూపర్వైజర్స్ ధర్నా

పెనుమంట్ర,మేజర్ న్యూస్ : మార్టేరు నాలుగు కూడళ్ల సెంటర్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజష్ కార్పొరేషన్ సేల్స్ మెన్లు, సూపర్వైజర్లు,వాచ్‌మెన్లు సోమవారం ధర్నా నిర్వహించారు. అక్టోబర్ 1వ తేదీ నుండి నూతన మద్యం విధానం పూర్తిగా ప్రైవేటీకరణ అవుతుందని వార్తలు వస్తున్నాయని ,గత ఐదు సంవత్సరముల నుండి,కష్ట నష్టాలకు కోర్చి,2019 2022 వరకు కరోనా సమయంలో కూడా ప్రభుత్వ విధివిధానాలకు పట్టుబడి బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రభుత్వ ఖజానాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, కష్టపడ్డాం అని తెలిపారు. ప్రైవేటీకరణ అయితే మా పరిస్థితి ఏమిటో ప్రస్తుత ప్రభుత్వం చెప్పాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెనుమంట్ర మండలం పెనుగొండ మండలం పెరవలి మండలం సూపర్వైజర్స్,సేల్స్ మెన్స్, సిహెచ్, మహేష్ కుమార్,వి.సత్యనారాయణ ,పిట్టా నరేష్ కుమార్, కుసుమే సురేష్, బాబు, బి.సత్యనారాయణ, కంబాల తేజ మణికంఠ, జీవన్ కుమార్, సతీష్, శ్రీకాంత్, సేల్స్ మాన్ అరుణ్ బాబు, సాయి బాబు,సత్తి బాలసాయి రెడ్డి, ప్రవీణ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

పెదవేగి,మేజర్ న్యూస్ : పెదవేగి మండలం విజయరాయి గ్రామంలో జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో సోమవారం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దెందులూరు నియోజకవర్గంలో గ్రామ గ్రామాన ఘనంగా జరుగుతున్న పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు,జన సేన ఇంచార్జీ ఘంటసాల వెంకట లక్ష్మి సహా పలువురు జన సేన నాయకులు, సైనికులు, వీర మహిళలు, కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి సంబరాల్లో పాల్గొని కేక్ కట్ చేసి,మొక్కను నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.